అరవ సందేశము

*దేవుని గృహపాలన ప్రకారమైన సార్వత్రికమైన చరిత్ర—*

*వాస్తవికతయందు ఒక్క నూతన పురుషుని కలిగి ఉండటానికి ప్రభువు యొక్క హృదయ వాంఛను నెరవేర్చడానికి మానవ చరిత్రయందలి దైవిక చరిత్ర*

లేఖన పాఠ్యాంశము: యోవేలు 1:4; 3:11; ఎఫె. 1:3-6; 2:15; 4:22-24; మీకా. 5:2; ప్రక. 19:7-9

**I. ఈ విశ్వములో రెండు చరిత్రలు ఉన్నాయి: మానవుని చరిత్ర అను మానవీయ చరిత్ర మరియు దేవుని చరిత్ర అను దైవిక చరిత్ర; మొదటిది ఒక బాహ్యపెంకువలె ఉన్నది, తరువాతది ఆ పెంకు లోపల ఉండు గుజ్జు వలె ఉన్నది– యోవేలు 1:4:**

A. మానవ చరిత్రయందలి దైవిక చరిత్ర చాలా వివరముగా బైబిల్లో వెల్లడిపరచబడినది; దేవుని చరిత్ర మన చరిత్రయైయున్నది ఎందుకంటే ఆయన మనతో ఐక్యతలో ఉన్నాడు:

1. మానవునితో ఐక్యతలో ఉండటానికి ఆయన చలనము కొరకు ఒక సిద్ధపాటుగా నిత్యత్వపు భూతకాలములోని దేవుని చరిత్రను మనము చూడాలి:

a. దైవిక చరిత్ర నిత్యుడైన దేవునితో మరియు ఆయన గృహపాలనతో ప్రారంభమైంది; తన గృహపాలన ప్రకారం, మానవునితో ఒక్కటిగా ఉండటానికి, మానవుని జీవముగా, జీవ సరఫరాగా మరియు సమస్తముగా ఉండటానికి, మరియు మానవుని తన వ్యక్తీకరణగా కలిగి ఉండటానికి దేవుడు తననుతాను మానవునిలోనికి కార్యకారము చేసుకొనగోరుచున్నాడు – ఎఫె. 3:9-10; 1:10; ఆది 1:26; 2:9.

b. దేవుని నిత్యమైన గృహపాలనను కొనసాగించుట కొరకు క్రీస్తు యొక్క కీలకమైన మరణమును గూర్చిన నిర్ణయమును చేయుటకు దేవుడు తన దైవిక త్రిత్వమునందు నిత్యత్వములో ఒక సమావేశమును కలిగియుండెను – అపొ. 2:23.

c. దైవిక త్రిత్వములోని రెండవవాడు ఒక మానవునిగా బెత్లెహేములో జన్మించటానికి నిత్యత్వము నుండి సమయము/కాలములోనికి తాను "ప్రత్యక్షమగుటను" కొనసాగించడానికి సిద్ధమగుచుండెను – మీకా 5:2.

d. జగత్తు పునాది వేయబడకముందే పరలోక విషయములలో ఆత్మసంబంధమైన ఆశీర్వాదాలతో దేవుడు క్రీస్తునందు విశ్వాసులను ఆశీర్వదించెను – ఎఫె. 1:3-6.

2. మానవునిలో దేవుని చరిత్ర నరావతారముతో ప్రారంభమై, మానవజీవనము, సిలువ మరణము, పునరుత్థానము మరియు ఆరోహణముతో కొనసాగించబడింది; ఇవి మానవుని కట్లు, అనగా ప్రేమ బంధములని హోషేయా 11:4 చెప్పుచున్నది:

a. దైవిక చరిత్ర, అనగా మానవునిలో దేవుని చలనము అన్నది, ప్రక్రియలు చెందిన క్రీస్తుతో, అనగా నమూనాగానున్న, దైవ-మానవునితో ఉన్నది, దేవుని నిత్యమైన గృహపాలన యొక్క అంతిమ నెరవేర్పు కొరకు నూతన యెరూషలేమును, గొప్ప దైవ-మానవునియందు పరిణతి చెందు నూతన పురుషుని కొరకై యున్నది.

b. క్రీస్తుని నరావతారము మరియు మానవ జీవనము ద్వారా, ఆయన అనంతుడైన దేవుణ్ణి పరిమితమైన మానవునిలోనికి తీసుకువచ్చాడు, ఆయన త్రియేక దేవుని త్రిభాగియ మానవునితో ఐక్యము చేసెను మరియు మిళనము చేసెను, మరియు ఆయన తన పరిమళమైన సుగుణాల ద్వారా తన ఐశ్వర్యవంతమైన లక్షణాలలో సమృద్ధివంతుడైన దేవుణ్ణి తన మానవత్వమునందు వ్యక్తపరిచాడు.

c. క్రీస్తు యొక్క సిలువ మరణం ఒక ప్రత్యామ్నాయముగల మరణం, సర్వము-ఇమిడియున్న మరణం, సర్వము-ఇమిడియున్న చట్టపరమైన విమోచన, ఇది పాత సృష్టిని అంతమొందించెను మరియు సమస్త సమస్యలను పరిష్కరించెను (యోహాను 1:29); తన సిలువ మరణములో ఆయన దేవునిచే సృష్టించబడిన మరియు పాపములో పతనమైన సమస్తమైన విషయాలను విమోచించాడు (హెబ్రీ. 2:9; కొలొ.1:20), ఆయన తన దైవిక మూలకముతో నూతన పురుషుని సృష్టించాడు (గర్భము ధరించాడు) (ఎఫె. 2:15), మరియు ఆయన తన దైవిక జీవాన్ని తన మానవత్వమను పెంకు లోపల నుండి విడుదల చేసెను (యోహాను 12:24; 19:34; లూకా 12:49-50).

d. ఆయన యొక్క పునరుత్థానములో ఆయన దేవునికి జ్యేష్ఠ కుమారునిగా జన్మించాడు (అపొ. 13:33; రోమా 1:4; 8:29), ఆయన జీవమిచ్చు-ఆత్మ అయ్యాడు (1 కొరి.15:45), మరియు ఆయన లక్షలాది మంది ప్రజలను దేవుని కుమారులుగా అనగా క్రీస్తు దేహము యొక్క అవయవాలుగా మరియు ఒక్క నూతన పురుషుడు అను సంఘము యొక్క ఘట కాంశములుగా పునర్జన్మింపజేసాడు (1 పేతు. 1:3; కొలొ. 3:10-11).

e. ఆయన పరలోకమునకు ఆరోహణమాయెను, ఆ తరువాత త్రియేక దేవుని యొక్క సమిష్టి వ్యక్తత కొరకు ఒక్క నూతన పురుషునిగా సంఘమును ఉత్పత్తి చేయడానికి ఆత్మగా దిగివచ్చెను – యోవేలు 2:28-32; అపొ. 2:1-4, 16-21.

B. ఈ విధంగా, ఒక్క నూతన పురుషుని యొక్క వాస్తవికతగా సంఘము అనునది బాహ్యమైన, మానవీయ చరిత్రయందలి దైవిక మర్మము యొక్క అంతర్గత చరిత్ర అను దైవిక చరిత్ర యొక్క భాగముగా కూడా ఉన్నది; దైవిక చరిత్ర యొక్క ముగింపులో, క్రీస్తు

విరోధిని, అతని సైన్యమును ఓడించుటకు, క్రీస్తు తన సైన్యమైన తన జయించువారితోపాటు తిరిగి వచ్చును(యోవేలు 1:4; 3:11).

C. దీనిని అనుసరించి, వెయ్యేండ్ల రాజ్యము వచ్చును; తుదకు, ఈ రాజ్యము నూతన యెరూషలేములో క్రొత్త ఆకాశము క్రొత్త భూమియందు పరిణతి చెందును; నూతన యెరూషలేము అన్నది దేవుని చరిత్ర యొక్క అంతిమమైన, పరిణతిగల మెట్టుగా ఉంటుంది.

**II. పేతురు (చేపలు పట్టు పరిచర్య) తో, పౌలు (నిర్మించు పరిచర్య) తో మరియు యోహాను (బాగుచేయు పరిచర్య) తో, ఒక్క నూతన పురుషుని కలిగియుండాలనే ప్రభువు యొక్క హృదయ వాంఛను మనము చూడగలము:**

A. అనేకలైన యూదు విశ్వాసులను తీసుకురావడానికి దేవుడు పెంతేకొస్తు దినమున పేతురును ఉపయోగించుకొనెను (అపొ. 2:5–11); ఇంకా, కొర్నేలీ ప్రార్థనలో ఒక దర్శనాన్ని పొందుకొన్నాడు (10:30), మరియు పేతురు కూడా ప్రార్థనలో ఒక దర్శనమును పొందుకొనెను (17, 19.వ) దీనిద్వారానే ఒక్క నూతన పురుషుని యొక్క ఆచరణాత్మక ఉనికి కొరకు అన్యజనులను సంపాదించుట అను దేవుని పథకము మరియు చలనము (9b–14, 27–29.వ) కొనసాగించబడెను.

B. క్రీస్తు నూతన–పురుషున్ని సృష్టించే మరణం ద్వారా యూదులను, అన్యజనులను ఇరువురిని ఒక్క నూతన పురుషునిలోనికి సృష్టించాడని ఎఫెసీయులకు 2:14–15లో పౌలు బయలుపరచుచున్నాడు (cf.4:22–24); 1 కొరింథీయులు 12:13 లో పౌలు మనమందరము “యూదులమైనను, గ్రీసుదేశస్థులమైనను,” ఒక్క దేహములోనికి బాప్తిస్మము పొందియున్నామని చెబుతున్నాడు; గలతీయులు 3:27–28లో క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన వారు క్రీస్తును ధరించుకొనియున్నారని మరియు “యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు” అని పౌలు మనతో చెప్పుచున్నాడు; కొలొస్సయులు 3:10–11లో నూతన పురుషునిలో యూదులకు, గ్రీసు దేశస్థులకు చోటు లేదని పౌలు చెబుతున్నాడు.

C. ప్రభువు తన రక్తం చేత “ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, మనుష్యులను” కొనియున్నాడని యోహాను మనతో చెబుతున్నాడు (ప్రక.5:9); ఈవిధంగా విమోచించబడినవారు ఒక్క నూతన పురుషునిగానున్న సంఘముగా సంఘటితపరచబడియున్నారు; సంఘములు బంగారు దీపస్తంభాలుగా కూడా ఉన్నాయని యోహాను ద్వారా మనము చూడగలము (1:11–12), మరియు అంతిమముగా, ఈ దీపస్తంభాలు నూతన యెరూషలేముగా అగును; దీపస్తంభాలలో మరియు నూతన యెరూషలేములో ప్రజలయందు మనము ఎలాంటి తేడాలను చూడలేము.

D. ఇవన్నీ మనం ప్రతిరోజూ ప్రాచీన పురుషుని విడిచి, ఒక్క ఆత్మను పానము చేయుట ద్వారా నూతన పురుషుని ధరించుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నది (1 కొరి. 12:13) తద్వారా వాస్తవికతయందు ఒక్క నూతన పురుషుని కలిగియుండాలనే ప్రభువు యొక్క హృదయ వాంఛను కొనసాగించుట కొరకు మన ఆచరణీయమైన దైనందిన జీవితములోని ప్రతి భాగములో మనము మన మనస్సు యొక్క ఆత్మయందు నూతనపరచబడగలము (ఎఫె. 4:22–24).

**III. దైవిక చరిత్రతో నూతన సృష్టి ఉంటుంది——ఒక నూతన హృదయముతో, ఒక నూతన ఆత్మతో, ఒక నూతన జీవముతో, ఒక నూతన స్వభావముతో, ఒక నూతన చరిత్రతో, ఒక నూతన పరిణతితో ఉన్న నూతన పురుషునితో ఉంటుంది–సంకీర్తన#16; యెహె.36:26; 2కొరి. 3:16; మత్తయి 5:8; తీతు. 3:5:**

A. దైవిక చరిత్ర అనగా మానవునియందున్న దేవుని చరిత్ర, క్రీస్తు నరావతారము నుండి ఆయన జీవము – ఇచ్చు ఆత్మగా అగుటకు ఆరోహణము గుండా ప్రయాణించి ఆ తరువాత మనల్ని క్రీస్తు యొక్క మహిమగల వధువుగా చేయుటకుగాను మనము పునర్జన్మించ బడుట, పరిశుద్ధపరచబడుట, నూతనపరచబడుట, రూపాంతరించబడుట, సమరూపమొందించబడుట మరియు మహిమపరచ బడుట అను దేవుని జీవపరమైన రక్షణ ద్వారా మనలో ఆయన అంతర్నివాసము చేయుటతో కొనసాగించబడుతుంది—— రోమా. 5:10; ఎఫె 4:22–24; ప్రక. 19:7–9.

B. ఇప్పుడు మనల్ని మనము ఈ ప్రశ్న వేసుకోవాలి: దైవిక చరిత్రలో మనం జీవిస్తున్నామా, లేక కేవలం మానవ చరిత్రలోనే జీవిస్తున్నామా? :

1. మనమందరము మానవ చరిత్రలో జన్మించియున్నాము, అయితే దైవిక చరిత్రలోను మనము తిరిగి జన్మించాము, అనగా పునర్జన్మించబడియున్నాము; మన జీవనము లోకములో మాత్రమే ఉన్నట్లయితే, మానవ చరిత్రలో మాత్రమే మనము జీవిస్తున్నట్టు; కానీ మన జీవనము ఒక్క నూతన పురుషుని యొక్క వాస్తవికతగానున్న సంఘములో ఉన్నట్లయితే, దైవిక చరిత్రలో మనము జీవిస్తున్నట్టు; సంఘ జీవనములో దేవుని చరిత్ర మన చరిత్రయైయున్నది; ఇప్పుడు రెండు పార్టీలు——దేవుడు మరియు మనము——ఒకే చరిత్రను అనగా దైవిక చరిత్రను కలిగి యుంటాము.
2. మనం దైవిక చరిత్రలో ఉన్నామని, మన జీవపరమైన రక్షణ కొరకు మరియు లోకమందంతటను సమాధాన సువార్త ప్రకటించబడడం ద్వారా ఆయన వ్యాప్తి కొరకు మార్మికమైన, దైవికమైన విషయాలను అనుభవించుచున్నందుకు, ఆస్వాదించు చున్నందుకు ప్రభువును స్తుతించుచున్నాము (ఎఫె.2:14–17; 6:15; cf. మత్తయి.24:14) తద్వారా మనం ఆయనయొక్క జయించు వధువుగా ఉండడానికి వాస్తవికతయందు ఒక్క నూతన పురుషునిగా అగుదుము.

© 2020 Living Stream Ministry